సాక్షి పల్నాడు

శనివారం । 27 । ఏప్రిల్ । 2024



జగనన్నకు అండగా నిలుస్తాం

ఫిరంగిపురం: తక్కెళ్లపాడుకి చెందిన 11 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలుస్తామని తెలిపారు.



వైభవంగా విగ్రహ ప్రతిష్ట

భట్టిప్రోలు: గొరిగపూడి పంచాయతీ పెదవరి కూటీవారిపాలెంలో నిర్మించిన కోదండరామ స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

రేపు వీరాంజనేయస్వామి తిరునాళ్ల



వినుకొండటౌన్: మద మంచిపాటి వీరాంజనేయస్వామి తిరునాళ్లను ఆదివారం నిర్వహిస్తున్నట్లు, ఆలయ ప్రధాన అర్చకుడు ఎం.రాఘవేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరునాళ్ల సందర్భంగా ఆకుపూజ, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

న్యూస్‌రీల్

ఎన్నికల సమస్యల పరిష్కారానికి ఫోన్ చేయండి

కలెక్టరేట్‌ను సందర్శించిన అబ్జర్వర్ శ్రీహరి ప్రతాప్‌షాహి



నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రతి రోజూ ఉదయం 11 నుంచి 12గంటల వరకు 91546 90375 నెంబర్‌లో అందుబాటులో ఉంటానని చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ శ్రీహరి ప్రతాప్‌షాహి పేర్కొన్నారు. ఆ సమయంలో ఎవరైనా ఫోన్‌చేసి సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన కలెక్టరేట్‌కు వచ్చి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. కమాండ్ కంట్రోల్ రూము, మీడియా సెంటర్‌లను పరిశీలించి తన సూచనలు, సలహాలు అందజేశారు.

ఎన్నికలలో భాగస్వామ్యం కావాలి

కళాశాలల యాజమాన్యాలకు సూచించిన ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ



నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో స్వచ్ఛందంగా ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎస్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొనాలని ట్రైనీ కలెక్టర్ కేఆర్.కల్పశ్రీ కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ కళాశాలల యాజమాన్యాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొనే ఎన్.సి.సి క్యాడేట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు పోస్టల్ బ్యాలెట్ వసతిని కల్పించామని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో కె.వినాయకం, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.రాఘవేంద్ర, వివిధ కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 505.50 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 808.40 అడుగుల వద్ద ఉంది.

యార్డులో 62,153 బస్తాల మిర్చి విక్రయం



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 59,655 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 62,153 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.18,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.20,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 42,701 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో శుక్రవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6500, గరిష్ట ధర రూ.8600, మోడల్ ధర రూ.7200 వరకు పలికింది.







ప్రచార పర్వం

నామినేషన్ల పరిశీలన ఘట్టం కూడా పూర్తయ్యింది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎండల తీవ్రత కారణంగా ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. శుక్రవారం నరసరావుపేట పట్టణం 26వ వార్డులో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓ చిన్నారిని చేతుల్లోకి తీసుకుని ఓటర్లను ఆకర్షించారు. చిలకలూరిపేట పట్టణంలోని 23వ వార్డులో కావటి మనోహరనాయుడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తరపున ఆయన కుమారుడు గిరిబాబు ప్రచారం నిర్వహించారు.

పీహెచ్‌సీలలో సేవలు భళా

- అన్ని రకాల పరీక్షలు ఉచితం
- పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించిన ప్రభుత్వం
- పేద, మధ్యతరగతి ప్రజలకు వరం
- గత ప్రభుత్వంలో పీహెచ్‌సీలు నిర్వీర్యం
- జిల్లాలో మొత్తం 51 పీహెచ్‌సీలు
- సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు

సాక్షి, నరసరావుపేట: టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో(పీహెచ్‌సీలు) కేవలం ఒక మెడికల్ ఆఫీసర్ (ఎంవో) ఉండేవారు. మిగిలిన సిబ్బందికి కొరత ఉండేది. అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేవి కావు. సరైన భవనాలు, పారిశుద్ధ్యం లేక రోగులు ఇబ్బందిపడే వారు. ఈ పరిస్థితులకు చెక్‌పెడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్‌లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ సహా 14 మంది స్టాఫ్ ప్యాట్రన్‌ను ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీలన్నింటిలో 24/7 సేవలు అమలులోకి తీసుకువచ్చింది. దేశంలో వంద శాతం పీహెచ్‌సీల్లో 24/7 సేవలు అందిస్తున్న రాష్ట్రంగా ఏపీ రికార్డు సృష్టించింది. అవసరమైన అన్ని మందులు, వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి.



శావల్యాపురం పీహెచ్‌సీ భవనం(ఫైల్)

నాడు-నేడుతో పీహెచ్‌సీల బలోపేతం...

పీహెచ్‌సీల బలోపేతానికి ప్రభుత్వం నాడు-నేడు కింద నిర్మాణాలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా 32 పీహెచ్‌సీ భవనాలకు రూ.16.97 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. రూ.12.52 కోట్లతో 8 కొత్త భవనాల నిర్మాణం చేపట్టారు. ఇండియన్‌పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ (ఐపీహెచ్‌ఎస్)కు అనుగుణంగా ప్రభుత్వం నాడు-నేడు పనులు చేపట్టింది. ప్రైవేట్ ఆస్పత్రులకు ఏమాత్రం తీసిపోకుండా పీహెచ్‌సీల్లో వసతులు సమకూరాయి. మరోవైపు పీహెచ్‌సీల్లో ప్రజలకు వైద్య సేవల కల్పనలో లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టారు. ప్రతి ఆస్పత్రిలో సిటిజన్ చార్టర్ విధిగా అమలవుతోంది. దీని ప్రకారం ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వైద్య సేవలు సమయానికి అందుతున్నాయి. 60 రకాలకు పైగా వైద్య పరీక్షలన్నీ అక్కడే జరిగేలా అన్ని ఆస్పత్రుల్లో మౌలిక వసతులతో కూడిన ల్యాబ్‌లు అందుబాటులో ఉంటున్నాయి. ప్రతి 3-4 గంటలకోసారి పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక ఆరోగ్య రంగం పరిస్థితి దారుణంగా ఉండేది. ఔషధ నియంత్రణ శాఖ గుర్తించిన అత్యవసర మందులేవీ అప్పట్లో అందుబాటులో ఉండేవి కావు. ప్రస్తుతం 240 రకాల అత్యవసర మందులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంటున్నాయి.



యడ్లపాడు పీహెచ్‌సీలో వృద్ధుడిని పరీక్షిస్తున్న డాక్టర్ గోపి నాయక్ (ఫైల్)

పని వేళల్లోనూ మార్పులు

పనివేళల్లోనూ గొప్ప మార్పును ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. గతంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ మాత్రమే పనివేళలు ఉండేవి. ప్రస్తుతం ఉదయం 8 నుంచి 2 గంటల వరకు ఒక డాక్టరు, 2 నుంచి రాత్రి 8 గంటల వరకు మరొకరు ఓపీ చూస్తారు. రాత్రి 8 గంటల తర్వాత అత్యవసర సేవల్లో భాగంగా ఫోన్ చేస్తే ఆస్పత్రికి వస్తారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా పీహెచ్‌సీ పరిధిలోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లను సమానంగా ఇద్దరు ఎంవోలకు విభజించి, ఆయా క్లినిక్‌ల పరిధిలోని ప్రజారోగ్య పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. దీనివల్ల నెలలో రెండుసార్లు ఫ్యామిలీ డాక్టర్ విధానంలో వైద్యులు గ్రామాలను సందర్శించి అక్కడే వైద్య సేవలు అందిస్తున్నారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి, వారికీ వైద్యసేవలు అందించడం మరో పెనుమార్పు..

మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి...



దుర్గిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్యసేవలు అందుతున్నాయి. అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. గతంలో ఆరోగ్యం బాగో లేకపోతే మాచర్ల వెళ్లాల్సి వచ్చేది. అన్ని రకాల మందులు, పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి.

– దొండపాటి రాములమ్మ, ముటుకూరు గ్రామం, దుర్గి మండలం.

ఇద్దరు డాక్టర్లతో ఎంతో మేలు..



రొంపిచర్ల మండలం వి.రెడ్డి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఇద్దరు డాక్టర్లు ఉంటున్నారు. దీంతో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఏ సమయంలోనైనా అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా మా ఇంటికి వచ్చి వైద్యం అందిస్తున్నారు. గతంతో పోల్చితే వైద్య రంగంలో విప్లవాత్మక మార్పు వచ్చింది.

– బుడే, సంతగుడిపాడు, రొంపిచర్ల మండలం.

ఆడపడుచులకు ఆసరా



ఈ చిత్రంలోని మహిళ పేరు తాటిపర్తి మరియమ్మ. దాచేపల్లి మండలం ఇరికేపల్లి స్వగ్రామం. ఈమె దివ్యాంగురాలు. ఈమెకు ఇద్దరు పిల్లలు. శ్రీ మహలక్ష్మి వికలాంగ గ్రూప్‌లో సభ్యురాలు. టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తుండేది. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా రూ.60వేలు అందాయి. జగనన్న తోడు పథకం ద్వారా రూ.20వేలు ఇచ్చారు. రెండు లక్షలు విలువ చేసే ఇంటి స్థలం కూడా వచ్చింది. దివ్యాంగురాలి పింఛన్ నెలకు రూ.3వేలు అందుతుంది. బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.1.30లక్షలు తీసుకుని పచ్చడి రుబ్బింగ్ మిషన్, కారం దంచే మిషన్ తీసుకుంది. దాని ద్వారా నెలకు రూ.15వేల వరకు ఆదాయం వస్తుంది. దివ్యాంగురాలిని ఎలా బతకాలనే ఆందోళన చెందుతున్న ఆమె జగనన్న నాకు అన్నీ ఇవ్వటంతో ప్రశాంతంగా జీవిస్తోంది. జగనన్న మేలు ఎన్నటికీ మరువలేమని మరియమ్మ అంటోంది.

ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి

- ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న మహిళలు
- వ్యాపారాలు చేసుకుంటూ రాణిస్తున్న మహిళలు
- అతివలకు అండగా నిలిచిన సీఎం జగన్
- 1,21,005మంది అక్కచెల్లెమ్మలకు రూ.164 కోట్ల మేర లబ్ధి



మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి(ఫైల్)

దాచేపల్లి: ప్రభుత్వ ప్రోత్సాహం మహిళల్లో కొండంత ఆత్మస్థైర్యాన్ని నింపింది. డ్వాక్రా సంఘాల్లోని అక్క చెల్లెమ్మలను లక్షాధికారులను చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వారిని సమాజంలో నిలదొక్కుకునేలా చేశాయి. ఆడపడుచులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ..మహిళ సాధికారత సాధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎవరిపై ఆధారపడకుండా తన స్వశక్తితో ఆర్థిక ప్రగతి సాధించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలను వెన్నుతట్టి ప్రోత్సహించటంతో అన్ని రంగాల్లో మహిళలు మహారాణులుగా రాణిస్తున్నారు. వైఎస్సార్ ఆసరా..వైఎస్సార్ సున్నా వడ్డీ..జగనన్న చేదోడు పథకాల ద్వారా డ్వాక్రా మహిళలు లబ్ధి పొంది నూతన వ్యాపార రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తూ కుటుంబానికి అండదండలు అందిస్తున్నారు. ఇది వరకు వ్యవసాయ కూలీలు, రోజువారీ కూలీలుగా కాలం వెలదీస్తున్న డ్వాక్రా మహిళలు నేడు ప్రభుత్వ ప్రోత్సాహంతో వ్యాపార రంగాల్లో నిలదొక్కుకుంటున్నారు.

సంక్షేమ పథకాలు ఆర్థిక పురోగతికి నాంది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలు వారి ఆర్థిక పురోగతికి నాంది పలుకుతున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలను రుణ విముక్తి చేసేందుకు వైఎస్సార్ ఆసరా పథకం దోహదపడింది. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణమాఫీ నగదు చెల్లించి అండగా నిలిచారు. జగనన్న తోడు పథకం ద్వారా టైలరింగ్ చేసుకునే మహిళలకు ప్రతి ఏడాది రూ.10వేల చొప్పున చెల్లించారు. 45 ఏళ్లు నిండిన అక్కా చెల్లెమ్మలకు ఏడాదికి రూ.18,750 చొప్పున ప్రభుత్వం చెల్లించింది. ఈ నగదు ద్వారా మహిళలు చిరువ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు.

ప్రభుత్వం నుంచి లబ్ధి ఇలా...

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో డ్వాక్రా మహిళలకు ఊహకి అందని లబ్ధి జరిగింది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా గురజాల నియోజకవర్గ వ్యాప్తంగా 17,110 మంది లబ్ధిదారులకు రూ.76.80 కోట్లు, వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 38,653 మంది లబ్ధిదారులకు రూ.75.77 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా 59,598మంది లబ్ధిదారులకు రూ.11.69 కోట్లు, జగనన్న తోడు పథకం ద్వారా 5,644 మంది లబ్ధిదారులకు రూ.54లక్షల మేర లబ్ధి జరిగింది.

జగన్ మళ్లీ సీఎం అయితేనే మేలు



వృద్ధాప్యంలో ఉన్న నాకు జగన్ కొండంతా అండగా నిలిచాడు. నాకు, దివ్యాంగుడైన నా కుమారుడికి చెరో మూడు వేలు పింఛన్ ఇస్తున్నాడు. నేను డ్వాక్రాలో సభ్యురాలిగా ఉండటం వలన రూ.20వేల వరకు రుణం మాఫీ అయ్యింది. వైఎస్సార్ చేయూత ద్వారా మూడేళ్ల రూ.56,250 నగదు అందాయి. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో చిల్లరకొట్టు పెట్టుకున్నాను. రోజుకి రూ.500 వరకు లాభం వస్తుంది. వృద్ధాప్యంలో కూడా బతకవచ్చునని సీఎం జగన్ చూపించాడు. జగన్ మళ్లీ సీఎం అయితే మా బతుకులు మరింతగా మెరుగు పడతాయి.

– చిట్టిప్రోలు భాగ్యలక్ష్మి గామాలపాడు

జగనన్న తోడ్పాటు ఆర్థికంగా నిలబెట్టింది



సీఎం జగనన్న మాకు ఇచ్చిన తోడ్పాటు మమ్మల్ని ఆర్థికంగా నిలబెట్టింది. డ్వాక్రా గ్రూప్‌లో ఉన్న నాకు బ్యాంక్ నుంచి రుణం తీసుకుని దాచేపల్లిలో టైలరింగ్ షాప్ పెట్టాను. జగనన్న తోడు పథకం ద్వారా రూ.10వేలు అందాయి. అమ్మఒడి పథకం ద్వారా రూ.30వేలు వచ్చాయి. ఇంటి స్థలం కూడా ప్రభుత్వం ఇచ్చింది. గతం బ్యాంకర్లు ఒక్కో గ్రూప్‌కి రూ.2లక్షలు కూడా ఇచ్చేవారు కాదు. కానీ జగనన్న ప్రభుత్వంలో రూ.20లక్షల వరకు ఇస్తున్నారు. రుణాలు తీసుకుని మేము ఆర్థికంగా బలపడుతున్నాం.

– కుంచం దుర్గ, గామాలపాడు

బొల్లాను ఎదుర్కోలేక తప్పుడు మార్గాలు

- వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు
- మాజీ ఎమ్మెల్యే జీవీ కుట్రలు ప్రజలకు తెలుసు
- బొల్లా నామినేషన్ తిరస్కరించకపోవడంతో ఆర్వోపై కేసులు వేస్తామని బెదిరింపులు



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదులు

వినుకొండ(నూజెండ్ల): ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును ఎదుర్కొనలేక మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రోద్బలంతో ఎన్నికల అధికారికి కౌంటర్ అఫిడవిట్ సమర్పించడంపై వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు ఎం.ఎన్.ప్రసాద్, సీకే రెడ్డి, గరికపాటి సురేష్, ఎలీషా బాబు, శేఖర్ బాబులు తప్పుపట్టారు. శుక్రవారం న్యాయవాది ఎం.ఎన్.ప్రసాద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్ చెల్లదని వినుకొండకు చెందిన న్యాయవాది మూర్తి, జై భారత్ పార్టీ అభ్యర్థి చిరంజీవి నాయక్ పేరుతో నామినేషన్ పరిశీలనకు ముందు అఫిడవిట్ ఇవ్వడంపై వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అఫిడవిట్‌లో అభ్యర్థి ఇచ్చిన సమాచారంపై వచ్చిన ఫిర్యాదులపై నామినేషన్ తిరస్కరించే అధికారం రిటర్నింగ్ అధికారికి కూడా లేదని తెలిసినప్పటికీ కేవలం ఎమ్మెల్యే బొల్లా నామినేషన్‌ను అడ్డుకునేందుకు అఫిడవిట్ దాఖలు చేసినట్లు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి 11 గంటలకు ఆర్వో ఎమ్మెల్యేకు నోటీస్ ఇవ్వడం కూడా సరికాదని అన్నారు. ఎమ్మెల్యేపై వచ్చిన అఫిడవిట్‌ను వెంటనే రిటర్నింగ్ అధికారి పబ్లిక్ డొమైన్ వెబ్‌సైట్‌లో ఉంచారని, వెంటనే స్పందించిన లీగల్ సెల్ ఆర్వోకు వివరణ ఇచ్చినట్లు చెప్పారు. ఎమ్మెల్యే నామినేషన్‌ను ఎందుకు తిరస్కరించలేదని దీనిపై హైకోర్టులో ఆర్వోపై కూడా కేసు వేస్తామని మాట్లాడటాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేయాలని హితవుపలికారు.

పార్లమెంట్‌కు 19...అసెంబ్లీకి 117

ముగిసిన నామినేషన్ల పరిశీలన

- ఆమోదించిన, తిరస్కరించిన నామినేషన్ల వివరాలు వెల్లడించిన ఆర్వోలు
- నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి 19 నామినేషన్లు ఆమోదం, 8 తిరస్కరణ
- ఏడు అసెంబ్లీ స్థానాల్లో 117 నామినేషన్లు అమోదం, 62 మందివి తిరస్కరణ

సాక్షి, నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగమైన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం పూర్తయ్యింది. పరిశీలన పూర్తయ్యిన తరువాత ఆమోదం పొందిన, తిరస్కరణకు గురైన అభ్యర్థుల జాబితాలను ఆయా ఆర్వోలు ప్రకటించారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి 27 మంది 40 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. పరిశీలన తరువాత 19 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందగా, 8 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులెవరి పత్రాలు తిరస్కరణకు గురికాలేదు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకు కలిపి మొత్తం 179 మంది అభ్యర్థులు 302 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో శుక్రవారం పరిశీలనలో ఆర్వోలు 117 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించగా, 62 మంది నామినేషన్లు తిరస్కరించారు. ఏడు అసెంబ్లీ స్థానాలలో ప్రధాన రాజకీయపార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి.

నేటి నుంచి ఉపసంహరణలు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు దాఖలైన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శనివారం నుంచి మొదలుకానుంది. ఈ నెల 29వ తేదీతో ఉపసంహరణ గడువు ముగియనుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయిన తర్వాత పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాలను విడుదల చేసి, వారికి కేటాయించిన ఎన్నికల గుర్తును అధికారులు ప్రకటించనున్నారు.

నామినేషన్ల పరిశీలన తర్వాత ...

స్థానం	నామినేషన్ (అభ్యర్థులు)	ఆమోదం	తిరస్కరణ
నరసరావుపేట పార్లమెంట్	27	19	8
అసెంబ్లీ స్థానం			
పెదకూరపాడు	26	11	15
చిలకలూరిపేట	33	26	7
నరసరావుపేట	25	16	9
సత్తెనపల్లి	22	20	2
వినుకొండ	24	16	8
గురజాల	25	13	12
మాచర్ల	24	15	9
మొత్తం	179	117	62

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ఎన్నికల ప్రచారం చేసిన డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ఓబులురెడ్డి



నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ తరఫున పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గెలిపించాలని బాపట్ల నియోజకవర్గ రాజకీయ పరిశీలకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం రొంపిచర్ల జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబులురెడ్డితో కలిసి 19వ వార్డు అరండల్‌పేటలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు గత ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి రూపొందించిన కరపత్రాన్ని అందజేసి వారి మద్దతు కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, మార్కెట్ యార్డు కమిటీ సభ్యురాలు బత్తుల లక్ష్మీపద్మలత, రవి వర్మ, వడ్డెర సంక్షేమ కమిటీ జిల్లా సభ్యులు వేముల శివ, బత్తుల చంద్రశేఖర్, దొడ్డా బ్రహ్మారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితులు టీడీపీకి వ్యతిరేకంగా ఓటువేసి బుద్ధి చెప్పాలి

నరసరావుపేట: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దళితులు అందరూ ఆ పార్టీని వీడి వారికి బుద్ధి చెప్పాలని ఆంధ్రా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అంబేడ్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షుడు కాల్వ రవి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. దళితులనుద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలను శుక్రవారం కాల్వ రవి ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరూ ఓటు రూపంలో టీడీపీకి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఆపార్టీలో ఉన్న దళితులు అందరూ ఇప్పటికైనా కళ్లు తెరవాలని కోరారు.

28న జిల్లాస్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు

నరసరావుపేట ఈస్ట్: పల్నాడుజిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రెజ్లింగ్ టీమ్ ఎంపిక పోటీలను ఈనెల 28వతేదీ ఆదివారం సాయంత్రం 4గంటలకు మండలంలోని జొన్నలగడ్డ జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి గుడిపూడి భూషణం శుక్రవారం తెలిపారు. పోటీలలో అండర్–17 సబ్ జూనియర్ బాలబాలికలు, అండర్–23 మహిళా, పురుషుల జట్టు ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పుట్టిన తేదీ ధృవీకరణ, ఆధార్ కార్డులతో హాజరు కావాలని కోరారు. వివరాలకు 9441936823, 8309426350 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

విజ్ఞతతో ఆలోచించి ఆశీర్వదించండి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



ధర్మవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి : కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అందరికి కూడా సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన పీఆర్కేకు భారీ గజమాలను క్రేన్‌తో ఘనస్వాగతం పలికారు. మహిళలు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జై జగన్, జై పీఆర్కే నినాదాలు చేస్తూ అపూర్వ స్వాగతం పలికారు. వాహనం పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. గ్రామ ప్రధాన కూడలిలో పీఆర్కే మాట్లాడుతూ గడచిన 58 నెలల కాలంలో ధర్మవరం గ్రామానికి రూ.25 కోట్లతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రజలకు వివరించారు. కేవలం ఎన్నికల సమయానికి టీడీపీ నాయకులు వచ్చి మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలలో 99 శాతం నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రిదన్నారు. టీడీపీ నాయకులు అలవికాని హామీలను ప్రకటిస్తూ ఎన్నికల అనంతరం మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం వారికి అలవాటని విమర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వెలిదిండి గోపాల్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, వైస్ ఎంపీపీలు ఊరిబెండి ఏగయ్య, చల్లా శ్రీనివాసులు, సర్పంచ్ జానకి రాము, మండల పార్టీ కన్వీనర్ ఉన్నం పెద్దబ్బాయి, మండల పార్టీ యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కటకం చినవెంకటయ్య, గొంది నాసరయ్య, కొత్తా వెంకటేశ్వర్లు, గంగారపు వెంకటరెడ్డి, షేక్ రహంతుల్లా, ఎంపీటీసీ అరిగెల కొండలు, కొత్తా శివరాం, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరామయ్య, చింతా నరసింహారావు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, నాలి రామయ్య, ఊరిబెండి మన్నెయ్య పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

రూ. 5.99 కోట్ల విలువైన సిగరెట్లు ధ్వంసం

సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి వెల్లడి



లక్ష్మీపురం: నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తుండగా పట్టుబడి, పన్ను చెల్లించని రూ.5.99 కోట్ల విలువ చేసే నకిలీ బ్రాండెడ్ సిగరెట్లను సెంట్రల్ జీఎస్టీ అధికారులు ధ్వంసం చేసినట్లు సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం వద్ద జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌లో స్వాధీనం చేసుకున్న సిగరెట్లను అన్ని అనుమతులతో సీజీఎస్టీ అధికారులు శుక్రవారం పూర్తిగా ధ్వంసం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్వంసం చేసిన సిగరెట్లు నాసిరకం, నకిలీ ఉత్పత్తులుగా నిర్ధారణ చేయడం జరిగిందన్నారు. వీటిని మార్కెట్‌లో విక్రయించడం చట్ట రీత్యా నేరమని వెల్లడించారు. ప్రజారోగ్యాన్ని హాని కలిగించే సిగరెట్లు అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి సరైన పన్నులు చెల్లించకుండా అక్రమంగా రవాణా చేస్తున్న సిగరెట్లు ప్రజారోగ్యానికి కూడా ఎంతో హానికరంగా పరిగణిస్తున్నామని తెలిపారు. ఈనేపథ్యంలో సిగరెట్ల అక్రమ రవాణాపై గుంటూరు సీజీఎస్టీ కమిషనర్ పరిధిలోని పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈక్రమంలో విజయవాడలో పట్టుకున్న రూ.1.11 కోట్ల విలువైన సిగరెట్లతోపాటు, మొత్తం రూ.5.99 కోట్ల విలువైన 1.14 కోట్ల సిగరెట్ల స్టిక్‌లను ధ్వంసం చేశామని తెలిపారు. ఇలాంటి పన్నులు చెల్లించని చౌకబారు సిగరెట్లు పలు అక్రమంగా మన రాష్ట్రంలోకి వస్తున్నాయని, వీటిని ఎవరైనా విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.403 కోట్ల విలువైన పన్ను ఎగవేతను గుర్తించి, రూ.270 కోట్లు వసూలు చేశామని తెలిపారు. సిగరెట్ల ధ్వంసంలో కమిషనర్‌తోపాటు, జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ రవి కుమార్, సూపరింటెండెంట్లు ఆర్.పి.సి.కుమార్, గాదె శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఏపీలో 4 శాతం రిజర్వేషన్‌పై కూటమి కుట్ర

పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్



పిడుగురాళ్ల రూరల్: ఆంధ్రప్రదేశ్‌లో 4 శాతం ముస్లిం రిజర్వేషన్‌కు కూటమి కుట్ర పన్నుతోందని, దీనిని ప్రతి ముస్లిం గ్రహించాలని పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్ అన్నారు. మండలంలోని గుత్తికొండ గ్రామంలో ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బీజేపీ పాలనలో ముస్లింలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని, అలాంటి బీజేపీతో టీడీపీ, జనసేన జతకట్టిందన్నారు. ఓ వైపు నరేంద్రమోడీ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కట్ చేస్తానన్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమిని ఓడిస్తారన్నారు. ముస్లింలకు వైఎస్సార్ ఆధ్వర్యంలో న్యాయం జరిగిందని, చంద్రబాబు ముస్లింలకు ఎన్నో హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. మైనారిటీ అధ్యక్షులు యూసుబ్, అక్బర్ బాషా, అబ్దుల్లా, సైదా, అల్లాభక్షు, దరియావలి, అబ్దుల్ ఖాదర్, మస్తాన్‌వలి, పఠాన్ కరీంసా, నాగుల్ మీరా, డీలర్ సైదా, వలి, రెహమాన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి రజక సంఘం మద్దతు

రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాతపాటి అంజిబాబు



పిడుగురాళ్ల : రాష్ట్రంలోని రజకులంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు పాతపాటి అంజిబాబు తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని రజకులంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డులోని శుభమస్తు కల్యాణ మండపంలో మే 3న గురజాల నియోజకవర్గంలోని రజకుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక లీగల్ సెల్ అధ్యక్షులు కంభంపాటి కోటేశ్వరరావు, రాష్ట్ర రజక సంఘ నాయకులు కంభంపాటి రాము, గొళ్లపల్లి వెంకట కృష్ణ, సఖిల సుబ్బారావు, పొట్లచెరువు లక్ష్మీనారాయణ, పొట్టసిరి హరిబాబు, కంభంపాటి లింగయ్య, కంభంపాటి జగదీష్, అక్కిన చిన్న పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

బయ్యవరం, త్యాళ్లూరు (క్రోసూరు): క్రోసూరు మండలంలోని బయ్యవరం, త్యాళ్లూరు గ్రామాల నుండి టీడీపీకి పలు కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. బయ్యవరం వాసులు కడియం పూర్ణచంద్రరావు, కటకోల శేషగిరిరావు, తులం నరసింహారావు, సిద్ధి శ్రీనివాసరావు, కొసును రాఘవయ్య, తలారి శ్రీనివాసరావు, పూజల పేరయ్య, మట్లు అప్పారావు, దమ్మాల నాగేంద్రం,సిద్ధి హనుమయ్య, పూజల శ్రీనివాసరావు, సాంబశివరావు, తాడుబోయిన వెంకటేశ్వర్లు, తులం నరసింహారావు, సిద్దివెంకట్రావు తదితరులున్నారు. అదేవిధంగా 88త్యాళ్లూరు నుండి చిన్నప్ప, పిచ్చమ్మ, ప్రశాంతి, ద్వారక, శశికుమార్, పల్లె సుక్కమ్మ, నరసింహా, పలెల అంతోని, కిట్టారావు, చిన్నమ్మాయి, మణెమ్మ, పల్లె మంత్రాల, మేరీ, అరవింద్, తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట మున్సిపల్ కమిటీ నియామకం

ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర పార్టీ కార్యాలయం

నరసరావుపేట : వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట మున్సిపల్ పార్టీ కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షులుగా పఠాన్ తలహాఖాన్, ఉపాధ్యక్షులుగా మారుబోయిన నాగరాజు, గోపతోటి జాన్‌బాబు, ప్రధాన కార్యదర్శులుగా షేక్ సమాద్, బండారు జయ, పిల్లి సాగర్, కోశాధికారిగా రవిక్రింది సాంబశివరావు, కార్యదర్శులుగా అధికారి వెంకటేష్, ఉషా రమేష్, కొరివి రంగయ్య, చల్లా శ్రీనివాసరావు, ఎర్రి రాఘవ నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా గంజినబోయిన నాగమల్లేశ్వరరావు, బెల్లంకొండ ప్రసాదు, కస్నా నాయక్, జంజానమ్ వెంకటరావు, గుమ్మా లక్ష్మీనారాయణ, కొండెబోయిన వెంకటేష్, కుదారి ధనరాజ్, మేకపోతుల శివ, షేక్ వలి, షేక్ సుభాని, తాటిమల్ల శేఖర్, షేక్ బాజి, కె.సాంబశివరావు, అట్లూరి శ్రీనివాసరావు, కొర్రపాటి వంశీకృష్ణ నియమితులయ్యారు.

నియోజకవర్గ మండల స్థాయి పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు వీరే :

పురపాలక సంఘ యూత్ వింగ్ అధ్యక్షులుగా కందుల శ్రీకాంత్, మహిళా విభాగ అధ్యక్షులుగా ఆలపాటి పద్మావతి, బీసీ సెల్‌కు నక్రికాంత్ శ్రీకాంత్, ఎస్సీ సెల్‌కు అల్లాడి ఆదిబాబు, ఎస్టీ సెల్‌కు బాణావత్ బాలకోటి నాయక్, మైనార్టీ సెల్‌కు షేక్ బాజి, వైఎస్సార్ సేవాదళ్‌కు ధమ్ము రంజిత్‌కుమార్, చేనేత వింగ్‌కు అవ్వారు సుబ్రమణ్యం, క్రిస్టియన్ మైనార్టీసెల్‌కు బండారు వీరయ్య, స్టూడెంట్ వింగ్‌కు కావల దినకర్, పంచాయతీ రాజ్ వింగ్‌కు సింహాద్రి శివారెడ్డి, వాణిజ్య విభాగానికి తులాబందుల మణిదీప్, పబ్లిసిటీ వింగ్‌కు బండ్ల శ్రీనివాసరావు, రైతు విభాగంకు ఆముదాలపల్లి ఆంజనేయులు, వైఎస్సార్ టీయుసీ అధ్యక్షులుగా మొగల్ ఉస్మాన్ నియమించారు. నాదెండ్ల, యడ్లపాడు మండలాల మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ జానిబాష, షేక్ హంజేఫా, చిలకలూరిపేట రూరల్ మైనార్టీసెల్ అధ్యక్షులుగా షేక్ మౌలాలి నియమితులయ్యారు.

మే 5న గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం

వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్

విజయపురి సౌత్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం ఆధ్వర్యంలో మే 5న మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో జరిగే గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గిరిజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజోత్ హనుమంత్ నాయక్ కోరారు. శుక్రవారం విజయపురిసౌత్ లో జరిగిన గిరిజనుల సమావేశంలో మేరాజోత్ హనుమంత్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గిరిజనులకు అన్యాయం చేశారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సభావత్ రవి నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ బ్రహ్మం నాయక్, సర్పంచులు రమావత్ మాధ్యా నాయక్ , కేతావత్ శ్రీను నాయక్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ డిస్ట్రిక్ట్ కమిటీ మెంబర్ నూనావత్ రంగా నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొరారా శ్రీను నాయక్, రమావత్ బాలాజీ నాయక్, కేతావత్ పర్షియా నాయక్, గబ్బర్ సింగ్ నాయక్, శ్రీను నాయక్, రమవత్ సక్రు నాయక్, కేతావత్ దుద్య నాయక్, కేతావత్ సక్రూ నాయక్, అంజనీ కుమార్ నాయక్, స్వతంత్ర నాయక్, వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం, నగదు రవాణా పకడ్బందీగా నిరోధించండి



చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న క్రైమ్స్ అదనపు ఎస్పీ లక్ష్మీపతి

నరసరావుపేట : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితికి మించిన నగదు రవాణా కార్యకలాపాలు జరుగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహన తనిఖీలు నిర్వహించాలని అదనపు క్రైమ్స్ ఎస్పీ సీహెచ్. లక్ష్మీపతి ఆదేశించారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాలోని పలు ముఖ్యమైన చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీ చేశారు. నాదెండ్ల, నరసారావుపేట రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం, రొంపిచర్ల పోలీసుస్టేషన్ పరిధిలోని అన్నవరప్పాడు వద్ద గల జిల్లా పోలీస్ చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్టుల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా నిరంతరం విధులు నిర్వహిస్తూ తనిఖీలు చేపడతారని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఆ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురు చేరిక



పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న పీఆర్కే

మాచర్ల : రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేలాది సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 20, 22 వార్డులకు చెందిన 20 కుటుంబాలు జగన్‌కు జేజేలు పలుకుతూ పీఆర్కే వద్దకు వచ్చి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జగన్‌కు మద్దతు పలికి మరోసారి అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న యేసోబు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కోలా శ్రీను, యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ కె.కోటయ్య, ఆయా డైరెక్టర్లు ఉప్పలపాటి జాని, బి.మరియమ్మ, పట్టణ మహిళ అధ్యక్షురాలు నాగమణి, పలువురు వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.